# పాఠం 22 పౌరులు, ప్రభుత్వాలు

## కీలక భావనలు

- **సమాచారం:** ప్రభుత్వానికి సంబంధించిన రికార్డులు, డాక్యుమెంట్లు, ఈ-మెయిల్స్, పత్రికా ప్రకటనలు, ఏ ఇతర ఎలక్ట్రానిక్ రూపంలో గల ఇతర అన్ని అంశాలను సమాచారం అందురు.
- **సమాచార హక్కు చట్టం:** దీనిని భారత పార్లమెంట్ 2005 లో చేసింది.
- **PIO:** Public Information Officer (ప్రజా సమాచార అధికారి).
- **అప్పిలేట్ అధికారి:** సమాచార హక్కు చట్టం ప్రకారం దిగువ స్థాయి అధికారిపై ఫిర్యాదులను స్వీకరించే అధికారిని అప్పిలేట్ అధికారి అందురు.
- **పారదర్శకత:** ఎటువంటి దాపరకం లేకుండా ఉండటాన్ని పారదర్శకత అందురు.
- **PWD:** Public Works Department (ప్రజా పనుల శాఖ)
- **RTI:** Right To Information (సమాచార హక్కు)
- **సమాచార హక్కు పరిధిలోకి వచ్చే సంస్థలు:** రాజ్యాంగం కింద ఏర్పడిన సంస్థలు, పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసన సభల ప్రకారం ఏర్పడిన సంస్థలు, సంబంధిత ప్రభుత్వ ఆదేశాలు లేదా నోటిఫికేషన్ ద్వారా ఏర్పడిన సంస్థలు, ప్రభుత్వ సంస్థ, ప్రభుత్వ నియంత్రణ సంస్థ, ప్రభుత్వం నిధులను సమకూర్చిన సంస్థలు.
- **సమాచారం వెల్లడి చెయ్యటానికి మినహాయింపులు:**
  1. భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ప్రభావితం చేసే సమాచారం.
  2. పార్లమెంట్ లేదా రాష్ట్ర శాసన సభల హక్కులకు భంగం కలిగించే సమాచారం.
  3. గోప్యంగా ఉంచుతారన్న భావనతో విదేశ ప్రభుత్వాల నుంచి అందిన సమాచారం.
  4. ఒక వ్యక్తి జీవితానికి లేదా భౌతిక భద్రతకు భంగం కలిగించే సమాచారం.
- **న్యాయ సేవల పీఠాల చట్టం:** దీనిని 1987 లో భారత పార్లమెంట్ చేసింది.
- **NALSA:** National Legal Services Authority (జాతీయ న్యాయసేవల ప్రాధికార సంస్థ)

www.digitalsocialteacher.in

- SLSA: State Legal Services Authority (రాష్ట్ర న్యాయసేవల ప్రాధికార సంస్థ). దీని అధిపతిగా, ప్యాట్రన్ ఇన్ చీఫ్ గా రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ వుంటారు. దీని కార్యనిర్వాహక చైర్మన్ గా పదవిలో ఉన్న లేదా పదవీ విరమణ చేసిన హైకోర్టు జడ్జి వుంటారు.
- జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ: జిల్లా జడ్జి దీనికి ఎక్స్ అఫిషియో ఛైర్మన్ గా వుంటారు.
- లోక్ అదాలత్: న్యాయ సేవల ప్రాధికార సంస్థల చట్టం ప్రకారం పేదలకు ఉచితంగా, వేగంగా న్యాయ సేవలను అందించే సంస్థను లోక్ అదాలత్ అందురు. దీనిని ప్రతి మండలం లేదా తాలుకా స్థాయిలో నిర్వహిస్తారు. సీనియర్ సివిల్ జడ్జి దీనికి ఛైర్మన్ గా వుంటారు.
- సివిల్ కేసులు: భూమి, ఆస్తి, వివాహం, విడాకులకు సంబధించిన కేసులను సివిల్ కేసులు అందురు.
- వ్యభిచార వృత్తి నివారణ చట్టం: 1956 లో చేయబడింది.
- బాల నేరస్థుల న్యాయ చట్టం: 1986 లో చేయబడింది.

## 2 & 4 మార్కుల ప్రశ్నలు

**1. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగుపర్చటం, పర్యవేక్షించడం ఎలా సాధ్యమవుతుంది?**

i. సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగుపర్చుకోవడం తప్పని సరి అయింది. ఈ చట్టం వల్ల ఇప్పుడు ప్రతి ప్రభుత్వం శాఖ రికార్డులను నిర్వహించి వాటిని అడిగిన పౌరులకు అందుబాటులో ఉంచాలి.

ii. ప్రతిప్రభుత్వ శాఖ కొన్ని నియమ నిబంధనల ఆధారంగా పని చేస్తుంది. తన రోజువారీ కార్యక్రమాలలో భాగంగా ఉపయోగించే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ సమాచారం అవుతాయి.

iii. పౌరులెవ్వరూ అడగకుండానే ప్రతిశాఖ తమకు సంబంధించిన కొన్ని వివరాలను స్వచ్ఛందంగా ప్రజలకు బహిర్గతం చేయాలి.

ఉదా: ఒక పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు. ఆరోజు ఎంతమంది హాజరయ్యారు. ఎంతమంది మధ్యాహ్న భోజనం చేశారు తదితర వివరాలు.

iv. పై విధంగా సమాచార హక్కు చట్టం వల్ల ప్రభుత్వం పనిని మెరుగుపర్చటం, పర్యవేక్షించడం సాధ్యమవుతుంది.

**2.సమాచారం అని దేనిని అంటారు? ప్రతి ప్రభుత్వ శాఖలో అది ఏవిధంగా ఉత్పన్నమవుతుంది? పై అధికారి, కింది అధికారి మధ్య జరిగే మౌఖిక సంభాషణ సమాచారం అవుతుందా?**

i. **సమాచారం:** సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అనేక రూపాలలో ఉంటుంది. రికార్డులు, డాక్యుమెంట్లు, మెమోలు, ఈ—మెయిల్స్, అభిప్రాయాలు, సలహాలు, పత్రికాప్రకటనలు, సర్క్యులర్లు, ఆదేశాలు, లాగ్ పుస్తకాలు, ఒప్పందాలు, నివేదికలు, పత్రాలు, నమూనాలు, మోడల్స్ వంటి రూపాలలో ఉన్న మెటీరియల్ ఏ ఎలక్ట్రానిక్ రూపంలోనైనా ఉన్న గణాంకాలు. ఇవి ప్రభుత్వ సంస్థలకు చెందినవి కావచ్చు.

ii. **సమాచారం ఉత్పన్నం కావడం:** ప్రతి ప్రభుత్వ శాఖ కొన్ని నియమ, నిబంధనల ఆధారంగా పని చేస్తుంది. ఈ నియమాలను పాటిస్తూ వారు చేసే పనులకు సంబంధించి కొన్ని రికార్డులు నిర్వహించాలి. తీసుకున్న నిర్ణయాల వివరణ ఉండాలి. వీటి ఆధారంగా వ్యవస్థలో అనేక రాత పత్రాలు రూపొందుతాయి. ఈ విధంగా సమాచారం ఉత్పన్నమౌతుంది.

ఉదా: ఆరోగ్యశాఖలో డాక్టర్లు, నర్సుల ఎంపిక, నియామకం, బదిలీలకు సంబంధించిన విషయాలు. రెవెన్యూశాఖలో భూమి రికార్డులకు సంబంధించిన విషయాలు.

iii. మౌఖిక సంభాషణ సమాచారం కాదు, సమాచారం అనేది ఖచ్చితంగా రాత మూలకంగా ఉండాలి అది పేపరు రూపంలో కావచ్చు ఎలక్ట్రానిక్ రూపంలో కావచ్చు.

3. దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఏ పౌరుడికైనా సమాచారం అందుబాటులో ఉండేలా చెయ్యడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

దేశంలోని వివిధ ప్రభుత్వ శాఖల నుంచి ఏ పౌరుడికైనా సమాచారం అందుబాటులో ఉండేలా చెయ్యడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నారు. అవి;

i. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలకు సమాచారాన్ని అందజేయటానికి "ప్రజా సమాచార అధికారి" ని నియమించారు.

ii. ప్రతీ ప్రభుత్వ శాఖ తమ శాఖకు సంబంధించిన సమాచారాన్ని కంప్యూటరీకరించి, ప్రజలకు ఇంటర్నెట్ లో అందుబాటులో ఉంచాయి.

4. సమాచార హక్కు చట్టం ప్రజాస్వామ్యానికి ఉన్న అసలైన స్ఫూర్తిని తెలియజేస్తుంది. దీనిని మీరు ఎలా సమర్థిస్తారు?

సమాచార హక్కు చట్టం, 2005 ప్రజాస్వామ్యానికి అసలైన స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పవచ్చును.

i. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను ప్రజలే ఎన్నుకుంటారు. కాబట్టి ప్రభుత్వంలో ఏం జరుగుతోందని వారి తెలియాల్సిన అవసరం ఉంది.

ii. ఈ చట్టం లేక ముందు సామాన్య ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన సమాచారం తెలిసేది కాదు.

iii. ఈ చట్టం వచ్చిన తర్వాత ప్రభుత్వంలో జరిగే అన్ని కార్యక్రమాలు అంటే నిధుల మంజూరు, ఖర్చు, నాణ్యత, ఉద్యోగుల నియామకాలు, స్కాలర్‌షిప్‌లు మొదలైన అన్ని విషయాలు ప్రజలు తెలుసుకోవచ్చు.

iv. ప్రభుత్వ వ్యవహారాలలో దాపరికం లేని విధానం అనుసరించబడుతుంది. కొన్ని విషయాలను పౌర్కులు అడగకుండానే ప్రభుత్వ శాఖలు బహిర్గతం చేసి ప్రదర్శించాల్సి ఉంటుంది.

5. రాష్ట్ర, కేంద్ర సమాచార కార్యాలయాలకు స్వయం ప్రతిపత్తి ఎందుకు ఇచ్చారు?

i. రాష్ట్ర, కేంద్ర సమాచార కార్యాలయాలు స్వయం ప్రతిపత్తి కల్గిన సంస్థలు.

ii. ఏ ఇతర సంస్థ లేక వ్యక్తి అధికారానికి లోబడి ఉండకుండా ఉండటానికి స్వయంప్రతిపత్తి కల్పించారు.

6. గ్రామపెద్దలు, కోర్టులు తగాదాలు/వివాదాలను పరిష్కరించే విధానాలను పోల్చండి. మీరు దేనిని ఇష్టపడతారు. ఎందుకు?

**గ్రామపెద్దలు:** గ్రామాలలో ప్రజల తగాదాలను తీర్చడానికి అన్ని విషయాలను గ్రామ పెద్దల ముందు చర్చించి ప్రశాంతంగా అందరికీ అమోదయోగ్యంగా పరిష్కరించడం మన దేశంలో అనాదిగా వస్తున్న విధానం. దీని వల్ల తగాదాలు త్వరితగతిన పరిష్కారం అవుతాయి.

**కోర్టులు:** ప్రజల మధ్య వచ్చిన తగాదాలను పరిష్కరించడానికి కోర్టులు ఉన్నాయి. అయితే ఇవి కొన్ని నియమ నిబంధనలకు లోబడి పనిచేస్తాయి. అమలులో ఉన్న చట్టాల ఆధారంగా, సాక్షులను విచారిస్తూ కోర్టులు న్యాయాన్ని అందిస్తాయి. అయితే కోర్టులలో కేసులు తేలడానికి సుదీర్ఘ సమయం పడుతుంది.

ఈ రెండు విధానాలలో గ్రామపెద్దలు పరిష్కరించే విధానాన్నే నేను ఇష్టపడతాను. ఎందుకంటే ఎక్కువ ఖర్చు లేకుండా త్వరిత గతిన తగాదా పరిష్కారం అవుతుంది.

7.న్యాయ సహాయం ఆశించే ప్రజలకు న్యాయ సేవల ప్రాధాన్యత సంస్థ ఏ విధంగా దోహద పడుతుంది?

i. గ్రామాలలో ప్రజల తగాదాలను తీర్చడానికి అన్ని విషయాలను గ్రామ పెద్దల ముందు చర్చించి ప్రశాంతంగా అందరికీ అమోదయోగ్యంగా పరిష్కరించడటం మన దేశంలో అనాదిగా జరుగుతోంది.

ii. ఇదే పద్ధతిలో ప్రజలకు సత్వర న్యాయాన్ని అందించడానికి లోక్ అదాలత్‌లను ఏర్పాటు చేశారు.

iii. వీటి ద్వారా న్యాయకోవిదులు, అధికారులు, అనధికార ప్రముఖుల సమక్షంలో సుహద్భావ వాతావరణంలో, పరస్పర అంగీకారంతో తాగాదాలను, వివాదాలను పరిష్కరించుకోవచ్చు.

iv. ఖర్చు లేకుండా త్వరితగతిన న్యాయం పొందవచ్చు.

v. కోర్టులో దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న కేసులను ఎటువంటి ఖర్చు లేకుండా వెంటనే పరిష్కరించుకోవడానికి లోక్ అదాలత్ సహాయపడుతుంది.

Prepared by:
Rambabu Sunkari
SA(SS)
ZPHS, Garudabilli
Vizianagaram Dt

www.digitalsocialteacher.in